
నయింనగర్ : వడ్డేపల్లిలో బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్


కాజీపేట : 47వ డివిజన్‌లో మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సంకు నర్సింగరావు

# తెలంగాణ ఉద్యమానికి ఆయుధం బతుకమ్మ

- కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్
- బతుకమ్మ చీరెల పంపిణీ

నయింనగర్, అక్టోబర్ 8 : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి బతుకమ్మ పండుగ ఆయుధంగా మారిందని కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ వడ్డేపల్లిలోని ప్రణయ్‌మార్గ్‌లో 60వ డివిజన్ మహిళలకు ఆయన బతుకమ్మ చీరెలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న అనంతరం రాష్ట్రంలోని ప్రతి పండుగకు సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేశబోయిన అరుణా శ్రావణ్ కుమార్, సమ్మయ్య, రామరాజు, యాదగిరి, సతీశ్, సంపత్‌రెడ్డి, కోటేశ్వర్, అశోక్, సాగర్, ప్రసాద్, యుగేంధర్, అమీనాబీ, నవీన్, అక్మల్, శ్రీకాంత్, రజిత, సరస్వతి పాల్గొన్నారు.

**కాజీపేటలో..**

కాజీపేట : కాజీపేట 47వ డివిజన్ బాపూజీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మహిళలకు ఆదివారం కార్పొరేటర్ సంకు నర్సింగరావు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఆడ పడుచులకు సీఎం కేసీఆర్ పెద్దన్నగా చీరెలు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గడప గడపకూ అందుతున్నాయన్నారు. ముచ్చటగా మూడోసారి కేసీఆరే సీఎం కావడం ఖాయమన్నారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గబ్బెట శ్రీనివాస్, దువ్వ కనకరాజు, మర్యాల కృష్ణ, శంకర్, కాంపెల్లి లక్ష్మణ్, సునంద్, శ్రీకాంత్, సాధిక్, సంజీవ, ఆర్పీలు పద్మ, నర్మద పాల్గొన్నారు.

## రైల్వే ఈసీసీఎస్ ఎన్నికలపై నేడు కోర్టు తీర్పు

కాజీపేట, అక్టోబర్ 8 : దక్షిణ మధ్య రైల్వే (ఈసీసీఎస్) ఎంప్లాయీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికలు వాయిదా వేయాలని సికింద్రాబాద్‌కు చెందిన రైల్వే ఉద్యోగి శుక్రవారం రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని వివిధ రైల్వే డివిజన్లలో ఈ నెల 10 నుంచి 12 వరకు ఈసీసీఎస్ ఎన్నికలు జరుగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఓ రైల్వే ఉద్యోగి ఎన్నికలను వాయిదా వేయాలని కోర్టుకు వెళ్లడంతో రైల్వే కార్మిక సంఘాల్లో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ఎన్నికలు సమీపిస్తుండడంతో సర్వీస్‌లో ఉన్న ఉద్యోగి కాకుండా రిటైర్డ్ ఉద్యోగిని ఎన్నికల రిటైనింగ్ అధికారిగా ఎలా నియమించారనే కారణంతో ఈ ఎన్నికలను వాయిదా వేయాలని కోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది. దీంతో సోమవారం కోర్టు ఈ అంశంలో తీర్పు ఎలా ఇస్తుందోనని రైల్వే ఉద్యోగుల్లో ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉండగా దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ రైల్వే డివిజన్ మజ్దూర్ యూనియన్ డివిజినల్ సెక్రటరీ రవీందర్‌ను వివరాలు అడగగా ఎన్నికల బరిలో ఉన్న ఓ వర్గంపై కార్మికుల్లో తీవ్ర వ్యతిరేకత ఉండడంతో ఓడిపోవాల్సి వస్తుందని కుట్రలు చేసి, ఎన్నికలను వాయిదా వేయాలని కోర్టును ఆశ్రయించినట్లు ఆరోపించారు. కోర్టు ఎన్నికలను వాయిదా వేస్తే, ఎన్నికలను జరుపాలని సరైన సాక్ష్యాలతో మజ్దూర్ యూనియన్ నుంచి తాము కూడా కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.

## ఒకే గ్రామం నుంచి ముగ్గురికి కానిస్టేబుల్ కొలువులు


కొయ్యడ జోసెఫ్


శ్యామ్


మన్‌దీప్ సింగ్

వేలేరు, అక్టోబర్ 8 : ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాల్లో వేలేరు మండలం పీచర గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు కొలువులు సాధించారు. పేదింట్లో పుట్టిన ఆ యువకులు కష్టపడి చదివి ప్రభుత్వ కొలువులకు ఎంపికయ్యారు. పీచరకు చెందిన మండల శ్యామ్, ఠాగూర్ మన్‌దీప్ సింగ్ ఏఆర్ విభాగంలో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించగా, అదే గ్రామానికి చెందిన కొయ్యడ జోసెఫ్ టీఎస్ఎస్పీ విభాగంలో కొలువు సాధించాడు. కాగా కష్టపడి ఉద్యోగం సాధించిన యువకులకు గ్రామానికి చెందిన పలువురు అభినందించారు.

**నారాయణగిరిలో ఇద్దరికి..**


ప్రశాంత్


ఆశిష్ రుత్విక్

అలాగే, ధర్మసాగర్ మండల నారాయణగిరి గ్రామంలో ఇద్దరు యువకులు కానిస్టేబుల్ కొలువులు సాధించారు. గ్రామానికి చెందిన అమరగొండ ప్రశాంత్ ఏఆర్ విభాగంలో ఉద్యోగం సాధించగా, వేములకొండ ఆశిష్ రుత్విక్ టీఎస్ఎస్పీ విభాగంలో కానిస్టేబుల్ కొలువు సాధించాడు.


నూతనంగా ఎన్నికైన కాలనీ అభివృద్ధి కమిటీ ఇదే..

## గణేశ్‌నగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఎన్నిక

హనుమకొండ సిటీ, అక్టోబర్ 8 : గ్రేటర్ 9వ డివిజన్‌లోని గణేశ్‌నగర్ కాలనీ రోడ్డు నెంబర్–2 అభివృద్ధి కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గుగులోత్ నారాయణసింగ్, ఎల్లావుల వెంకటస్వామి, కాగితపు చిదంబరం, అధ్యక్షుడిగా కోరబోయిన రవి, జనరల్ సెక్రటరీగా ఏ శంకర్, ఉపాధ్యక్షుడిగా మంచాల రాజు, కోశాధికారిగా ఏ విజయ్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా ఎస్ రాజేశ్వర్‌రావు, కార్యవర్గ సభ్యులుగా ఇక్బాల్, సుధాకర్, అనిల్‌కుమార్, ముత్తయ్య, రమేశ్, కుమారస్వామి, రాజేశ్, రాకేశ్ ఎన్నికయ్యారు.

## బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడిగా మహిపాల్‌రెడ్డి



ఎల్కతుర్తి, అక్టోబర్ 8 : బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడిగా దామెర గ్రామానికి చెందిన కొమ్మిడి మహిపాల్‌రెడ్డిని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ నియమించినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్ తెలిపారు. మహిపాల్‌రెడ్డి తెలంగాణ ఉద్యమంతో పాటు కొన్నేళ్లుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నందుకు ఈ పదవిలో నియమించినట్లు పేర్కొన్నారు. కాగా, తన నియామకానికి సహకరించిన మాజీ ఎంపీ కెప్టెన్ వీ లక్ష్మీకాంతారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్, మండల నాయకులకు మహిపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టర్ బాలగోపాల్‌కు ఘన నివాళి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 8 : మానవ హక్కుల వేదిక నాయకులు డాక్టర్ బాలగోపాల్ వర్ధంతిని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల సాధనకు బాలగోపాల్ నిరంతరం పోరాడారన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గన్న, సూర్యం, సత్యం, యాకయ్య, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేలేరులో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



గురువును సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

వేలేరు, అక్టోబర్ 8 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 1985–86లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఒక్కచోట సమావేశమయ్యారు. వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. పూర్వ విద్యార్థి గడమల్ల మొగిలి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 37 ఏళ్ల తర్వాత విద్యార్థులందరూ ఒకే వేదికపై కలుసుకొని నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో గురువులు ఈశ్వరయ్య, శాంతయ్య, వెంకట్‌రెడ్డి, ఆగయ్య, మల్లయ్య, సుధాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, పూర్వ విద్యార్థులు రవీందర్‌రెడ్డి, గూడ రాజ్‌కుమార్, చంద్రమౌళి, ప్రసాద్, శ్రీలక్ష్మి, మంజుల పాల్గొన్నారు.

## సేవా తరుణి ఆధ్వర్యంలో అన్నదానం


తొర్రూరు బస్టాండ్‌లో అన్నదానం చేస్తున్న సభ్యులు

తొర్రూరు, అక్టోబర్ 8 : అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని పీడీజీ తమ్మెర లక్ష్మీనరసింహారావు, రీజియన్ చైర్ పర్సన్ డాక్టర్ వీ శారద అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని బస్టాండ్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్ జిల్లా గవర్నర్ ఎన్ వెంకటేశ్వర్‌రావు సారథ్యంలో ఉచిత అల్పాహార కార్యక్రమం 365 డేస్ జరపాలని నిర్ణయించారు. రీజియన్ వైజ్‌గా నాలుగు ఏరియాల్లో జూలై నుండి ప్రారంభించారు. లయన్స్ క్లబ్ తొర్రూరు సేవా తరుణి ద్వారా అల్పాహార కార్యక్రమం క్లబ్ అధ్యక్షురాలు వజినపల్లి శైలజ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. వందో రోజు పూర్తి చేసుకున్న సందర్భంగా బస్టాండ్‌లో అన్నదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతలు క్లబ్ ప్రధాన కార్యదర్శి తుమ్మూరు శ్రీదేవిరెడ్డి–వెంకట్‌రెడ్డి దంపతుల ఆర్థిక సాయంతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దామెర సరేశ్, సోమ రజిని పాల్గొన్నారు.

## బైక్ మెకానిక్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక


కమలాపూర్ బైక్ మెకానిక్ అసోసియేషన్ కమిటీ సభ్యులు

కమలాపూర్, అక్టోబర్ 8 : మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోలోజు భాస్కరాచారి, ఉపాధ్యక్షుడిగా కొలిపాక శంకర్, ప్రధాన కార్యదర్శిగా చిలుక రాజేందర్, కార్యదర్శిగా చీరాల అశోక్, కోశాధికారిగా కొండి రాజు, డైరెక్టర్లుగా దాసరి కోటి, ఎగ్గోజు శ్రీనివాసాచారి, తంగెళ్ల సురేశ్, గువ్వాడి సదానందం, కొలువూరి రాము, చీరాల సాయికృష్ణ, ధర్మారపు నాగరాజు ఎన్నికయ్యారు.

## నేడు బల్దియా గ్రీవెన్స్ రద్దు

వరంగల్, అక్టోబర్ 8 : వరంగల్ మహా నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. పాలనాపరమైన కారాణాలతో గ్రీవెన్స్‌ను నిర్వహించడం లేదని పేర్కొన్నారు. ప్రజలు గమనించి వినతులు అందజేయడానికి బల్దియా కార్యాలయానికి రావొద్దని ఆయన కోరారు.


రోడ్డుపై మట్టి పోయిస్తున్న యూత్ ఫౌండేషన్ సభ్యులు

## పీచరలో గుంతలు పూడ్చిన యూత్ సభ్యులు

వేలేరు, అక్టోబర్ 8 : రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి పలువురికి ఆదర్శంగా నిలిచారు మదర్ థెరిస్సా యూత్ ఫౌండేషన్ సభ్యులు. మండలంలోని పీచర గ్రామంలో ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను యూత్ ఫౌండేషన్ సభ్యుడు రఘునాయకుల ప్రమోద్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు ఆదివారం మట్టితో పూడ్చి వేశారు. పీచర నుంచి మల్కాపూర్ వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలు పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గ్రామ ఉపసర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, ప్రమోద్‌రెడ్డి, శ్రీనివాస్ ఆర్థిక సాయంతో యూత్ సభ్యులు రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి వేశారు. కాగా, గుంతలను పూడ్చిన యూత్ ఫౌండేషన్ సభ్యులను పలువురు గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఆర్గనైజర్ ఉప్పుల శ్రీధర్‌రెడ్డి, మనోహర్, రాజిరెడ్డి, కర్ర రాజిరెడ్డి పాల్గొన్నారు.